# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

సోమవారం । 22 । జులై । 2024 పేజీలు: 8


ప్రజా జ్యోతి కథనంతో

## పెద్ద చెరువు తూముకు మరమ్మత్తులు

8



### తెలంగాణ రాష్ట్ర ప్రజలు,నల్గొండ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో

# పాడిపంటలతో వర్ధిల్లాలి

ఎనల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం గోపాలాయ పల్లి శ్రీవారి జాల వేణుగోపాలస్వామి ఆలయంలో సంవత్సరంలోపు రాష్ట్ర ముఖ్యమంత్రిని తీసుకువచ్చి ఆయత చండీయాగం జరిపిస్తాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





నల్గొండ జూన్ 21 , (ప్రజా జ్యోతి): రాష్ట్రప్రజలతోపాటు ,నల్గొండ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఈ ప్రాంతమంతా పచ్చని పంటలతో, పాడితో కళకళలాడాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు.

ఆదివారం ఆయన నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం గోపాలాయపల్లి శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "శ్రీ సుదర్శన యాగ సహిత రుద్ర యాగం" లో పాల్గొన్నారు .

వచ్చే మార్చినాటికి బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. 16 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఎస్ఎల్ బీసీ సొరంగం పనుల పూర్తికి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి 2200 కోట్ల రూపాయల ను మంజూరు చేయించడమే కాకుండా, నిద్దుల విడుదలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రీన్ ఛానల్ లో నిధులు ఏర్పాటు చేశామని తెలిపారు.పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ,అందరూ బాగున్నప్పుడే దేశం, రాష్ట్రం బాగుంటాయని తెలిపారు .తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని, ఇందులో భాగంగా ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా 6000 కోట్ల రూపాయలను ..మిగతా 2లో

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### సాయినాధునికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, జులై 21,( ప్రజా జ్యోతి ): గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మిర్యాలగూడ లోని సాయిబాబా ఆలయాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. హనుమాన్ పేటలోని ప్రధాన సాయిబాబా దేవాలయం, రైల్వే కాలనీలోని సాయి దత్త ఆశ్రమంలోని ఆలయాలలో బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే ఉదయం కాగడ హారతి తో పూజా కార్యక్రమాలు మొదలుపెట్టారు. సామూహిక సాయి నామ స్తోత్రం పారాయణాలు, భజనలతో భక్తి నీరాజనం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) ..మిగతా 2లో

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్

2





## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

మొదటి పేజీ తరువాయి...

ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సాయిబాబా విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మంచుకొండ వెంకటేశ్వర్లు, అధ్యక్ష కార్యదర్శులు గౌరు దయాకర్, నీలా పాపారావు,ఏచూరి శ్రీనివాస్,తిరంశెట్టి కోటేశ్వరరావు, పెండ్యాల పద్మావతి, గంధం సైదులు తదితరులు పాల్గొన్నారు. సాయి దత్త ఆశ్రమంలోని ఆలయంలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గుండాశ్రీనివాస్, నరేందర్, ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జగన్నాధ రావు, జానకిరాముడు, రవి, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తున్న గణపవరం ప్రజలు



కోదాడ టౌన్ జులై 21 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గణపవరం చెరువు పై రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్లో భాగంగా దాదాపుగా 30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న లిఫ్ట్ నిర్మాణం పై మాజీ ఎంపిటిసి సభ్యురాలు సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఆదివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ఈ లిఫ్ట్ నిర్మాణంతో గ్రామంలో దాదాపుగా 2 వేల ఎకరాల భూమికి సాగునీరు అందుతుందని అన్నారు. చివరి ఆయకట్టు వారు కూడా ఈ లిఫ్ట్ నీళ్ల అందుతాయని వారు తెలిపారు. లిఫ్ట్ నిర్మాణానికి సహకరించి నిధులు మంజూరుచేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు గ్రామ రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నడుచుకుంటూ వెళ్తున్న కూలీ లను ఢీకొట్టిన టాటా ఏసీ వాహనం .. ముగ్గురుకి గాయాలు



కోదాడ టౌన్ జులై 21 (ప్రజా జ్యోతి): నడుచుకుంటూ వెళ్తున్న కూలీ లను ఢీకొట్టిన టాటా ఏసీ ముగ్గురు గాయాలు ఆయన సంఘటన కోదాడమండల పరిధిలోని దొరకుంట గ్రామ శివారులో జాతీయ రహదారి 65 పై ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దొరకుంట గ్రామానికి చెందిన పలువురు మహిళలు వరి నాటుకి జాతీయ రహదారి 65 పై నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో విజయవాడ నుండి హైదరాబాదు వెళుతున్న టాటా ఏసీ వాహనం వారిని వెనక నుండి ఢీకొట్టడంతో గ్రామానికి చెందిన సుంకరి రాజ్యలక్ష్మి, దొంగరి రమాదేవి, ఎర్రంశెట్టి కావ్య లకు ప్రమాదంలో గాయాలు అయినాయి. వారిని ప్రథమ చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో సుంకరి రాజ్యలక్ష్మి కి తీవ్ర గాయాలు కావడంతో పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుల కుటుంబ సభ్యులు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వాహనం ఆచూకీ కోసం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలు,నల్గొండ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో

# పాడిపంటలతో వర్ధిల్లాలి

మొదటి పేజీ తరువాయి...



రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఆగస్టు మొదటి వారంలో లక్షన్నర రూపాయల లోపు రైతులకు రుణమాఫీ వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, ఆగస్టు 15 నాటికి 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేస్తామని తెలిపారు. 32 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ చేస్తున్నామని, అన్నదాతలు సుఖంగా ఉండాలన్నదే తమ ఉద్దేశమని మంత్రి అన్నారు .నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఇటీవలే డీఎస్సీ పరీక్షలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వారిజాల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో 2 కోట్ల రూపాయలతో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని మంత్రి వెల్లడించారు. చెరువుగట్టుల్లో 100 కాటేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా వారిగజాల శ్రీ వేణుగోపాలస్వామి గుడి పైకి వచ్చే రహదారిని ఆర్ అండ్ బి శాఖ ద్వారా రెన్యువల్ చేయిస్తానని మంత్రి తెలిపారు. ప్రజలందరూ కలిసిమెలిసి సుఖసంతోషాలతో ఉండాలని, తాము అన్ని మతాలను గౌరవిస్తామని అన్నారు. సంవత్సరంలోపు శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేత ఆయుత చండీయాగాన్ని నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. హైదరాబాద్ –విజయవాడ ఆరు లైన్ల జాతీయ రహదారికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరి అంగీకరించడం జరిగిందని వచ్చే నెలలో ఈ రహదారి పనులకు టెండర్లు పిలువనున్నట్లు మంత్రి వెల్లడించారు.

నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి టెంపుల్ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వరరావు, డిఎస్పి శివరాంరెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ,తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## గురుపూర్ణిమ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ జూన్ 21, (ప్రజాజ్యోతి): గురుపూర్ణిమ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. గురుపూర్ణిమ ను పురస్కరించుకొని ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న సాయిబాబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగా రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ కింద 32 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. రామగిరి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, భక్తులకు అవసరమైన మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కమిటీ చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నల్గొండ జిల్లా తో పాటు, నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు, ఆర్డిఓ రవి, డిఎస్పి శివరాంరెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

### దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్



కొండమల్లేపల్లి, (ప్రజాజ్యోతి): రైతు రుణమాఫీ సంబరాలను పురస్కరించుకొని ఆదివారం నాడు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ సంబరాలలో భాగంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్ ర్యాలీ లో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొనడం జరిగింది. దాదాపు 100 ట్రాక్టర్లతో రైతులు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని మరోసారి నిరూపించాం. చేస్తామన్న రుణమాఫీ ని విడతల వారీగా చేసే ప్రయత్నంలో భాగంగా మొదటి విడత రుణమాఫీ చేశామని అతి కొద్దీ రోజుల్లో మిగతా రెండు విడతల రుణమాఫీ ఖచ్చితంగా చేస్తామని తెలిపారు... ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# టీజేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ఐ క్యాంపు

**కంటి పరీక్షలు నిర్వహించిన సుమంత్ ఆస్పత్రి కంటి వైద్యులు**

**మందులు , కంటి అద్దాలు పంపిణీ చేసిన డాక్టర్లు**

**వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా**





యాదాద్రి భువనగిరి.... జూలై 21 (ప్రజాజ్యోతి)..... జిల్లా ప్రతినిధి: భువనగిరి టౌన్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా సేవలందిస్తున్న మీడియా జర్నలిస్టులకు వృత్తిపరమైన పనిలో కంటి సమస్య తలెత్తుతున్న సందర్భంగా పని ఒత్తిడిలో వైద్య పరీక్షలు చేయించుకోలేని జర్నలిస్టుల కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రముఖ కంటి వైద్యశాల సుమంత్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో జర్నలిస్టులకు ఆదివారం కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు , మందులు అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని వివిధ మండలాల నుండి టీ జే యూ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ జే యూ షానూర్ బాబా మాట్లాడుతూ జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరు కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యము చేయరాదని సంబంధిత వైద్యులను సంప్రదించి తగు సూచనలను అనుసరించి వైద్యం చేయించుకుని కంటి అద్దాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా పూర్తిపరమైన పనులు వృత్తిపరమైన పనులలో దుమ్ము , ధూళి , ఎండ వాన చలి కాలాలను లెక్కచేయకుండా అనునిత్యం ప్రజల్లో తిరుగుతున్న జర్నలిస్టులకు వార్తల సేకరణలో కంప్యూటర్ , మొబైల్ వాడడం నిత్యము బైక్ పై తిరగడం జరుగుతుందని దీంతో కంటి వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయని కాబట్టి కంటి విషయంలో ఎప్పుడూ అజాగ్రత్తగా ఉండొద్దు అని జర్నలిస్టులను కోరారు . జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్యం అందించిన కంటి ఆస్పత్రి డాక్టర్లకు , యజమాన్యానికి , సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, మహిళా కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దూడల అంబిక,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,గుర్రం మల్లేష్, సుధ గాని నవీన్ గౌడ్, జిల్లా కోశాధికారి సిరిల్ , జిల్లా సహా కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవి రెడ్డి సత్తిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొ ప్పుల శ్రీనివాస్,గడ్డం సత్యనారాయణ,ఆత్మకూరు మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు,గుండాల మండల అధ్యక్షుడు సూరారపు నరేష్, ఆలేరు మండల అధ్యక్షుడు చింతకింది వెంకటేశ్వర్లు, మోటకొండూరు మండల అధ్యక్షుడు గట్టికొప్పుల శ్రీనివాస్, రాజపేట మండల అధ్యక్షులు భూపతి శ్రీనివాస్ , టీ జే యూ జర్నలిస్ట్ సభ్యులు మోహన్ సునీల్ దశరథ సోమనర్సయ్య, సతీష్,శ్రీకాంత్ , అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా గురుజాల విన్ సెంట్




యాదాద్రి భువనగిరి... జులై 21 (ప్రజా జ్యోతి).... జిల్లా ప్రతినిధి : జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ చేతుల మీద జిల్లా మైనార్టీ అధ్యక్షులుగా గురజాల విన్సెంట్ కు కాపీని అందజేసినారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పోలిశెట్టి మార్కు, కాటా సలోమాన్, మాదాను జోసెఫ్, పోలిశెట్టి అమృతయ్య, బంధనాదం స్లీవ రాజు, కాటా అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీసాయి బృందావనంలో గురుపౌర్ణమి వేడుకలు

**శ్రీ సాయిబాబా దర్శనంకై పోటెత్తిన భక్తులు**

భూదాన్ పోచంపల్లి, జులై 21 (ప్రజాజ్యోతి): మండలంలోని దేశముఖి గ్రామంలో శ్రీ సాయి బృందావనం క్షేత్రంలో ఆలయ చైర్మన్ ఘంట నారాయణ స్వామి గురూజీ ఆధ్వర్యంలో గురు





పౌర్ణమి మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం పూలమాలలతో అలంకరించి ముస్తాబు చేశారు. గురుపూర్ణమి సందర్భంగా సాయిబాబా, సాయి బృందావనం, శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి, శ్రీ నరసింహ సరస్వతి స్వామి, శ్రీ మాణిక్ ప్రభు స్వామికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఘంట నారాయణ స్వామి గురూజీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చల్లూరు లో షాక్ సర్క్యూట్‌తో పాడి గేదె మృతి

రాజపేట, జూలై 21(ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన రైతు గంగు సుమతికి చెందిన పాడి గేదె విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో. రైతు తన వ్యవసాయ బావి వద్ద పాడి గేదని వదలగా ఆదివారం రోజు 9.30 గంటల సమయంలో రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్ వైరు తగలడంతో సుమారు 1,20,000 రూపాయల పాడి గేదే షాక్ సర్క్యూట్ తో మృతి చెందిందని రైతు గంగు సుమతి ఆవేదన వ్యక్తంచేశారు. నిర్లక్ష్యము గా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలని ఆమె అధికారులను కోరారు.



## డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఓరుగంటి శ్రీనివాస్ నియామకం



తుంగతుర్తి జులై 21 (ప్రజా జ్యోతి): డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి శ్రీనివాస్ నియామకమయ్యారు. ఈ మేరకు యూనియన్ జాతీయ అధ్యక్షులు మాసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్, రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్ ను నియమిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు కృష్ణారెడ్డికి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి విషయంలో ముందుండి పాత్రికేయుల సమస్యలపై పోరాడుతానని, యూనియన్ మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయినా సందర్భంగా తుంగతుర్తి మండల సహసర జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

## పరామర్శ

యాదాద్రి భువనగిరి.... జూలై 21: (ప్రజా జ్యోతి)... జిల్లా ప్రతినిధి.మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి కాలనీలోని %దీ=ూ% సీనియర్ నాయకులు పసుల పక్కిరు గారు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5,000/- ఆర్థిక సాయం అందజేసి, బట్టు బుచ్చమ్మ గారు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000/- ఆర్థిక సాయం అందజేసిన డా.గాదరి కిశోర్ కుమార్ తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు



## గురువుల మార్గదర్శకంలోనే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుంది

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**యోగా గురువుకు ఘన సన్మానం**



మిర్యాలగూడ, జులై 21,( ప్రజా జ్యోతి ): అత్యున్నత సమాజ నిర్మాణం గురువుల మార్గదర్శకంలోనే సాధ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) అన్నారు. వ్యాస పూర్ణిమ సందర్భంగా ఆదివారం యోగా క్లబ్ లో యోగా గురువు చీదళ్ళ వెంకటేశ్వర్లు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సృష్టి స్థితి, లయలకు కారకులైన త్రిమూర్తుల కన్నా, పరబ్రహ్మ రూపాన్ని ధరించిన గురువే అత్యుత్తముడని అన్నారు. అందుకే గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వరః అన్నారని, అలాంటి గురువుల బోధలు విన్నవారు జీవితంలో అత్యుత్తమ స్థానానికి చేరుకుంటారని అన్నారు. మనిషిలో ఉన్న చీకటి అనే అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానమనే వెలుగులు నింపేవారు గురువులే అని అన్నారు. అలాంటి గురు పరంపరకు ప్రతి ఒక్కరూ ఆధీనులై ఉండాలన్నారు. గురువు అనే వారు లేకపోతే సమాజం గాడి తప్పుతుందని అన్నారు. సత్కరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, నాగేశ్వరరావు,రాజేందర్, పంతులునాయక్, కోలా సైదులు, గుడిపాటి కోటయ్య, రాపోలు పరమేష్, కంచర్ల వెంకటేశ్వర్లు, ప్రసాద్,మక్ల, భాషా నాయక్, అంజిరెడ్డి, మహేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ధిక సహాయం అందజేసిన మంత్రి కోమటిరెడ్డి

భువనగిరి,జులై 21 (ప్రజాజ్యోతి): సామాజిక మాధ్యమం ద్వారా సమాచారం తెలుసుకొని నిరుపేద,కుటుంబాన్ని ఆదుకున్న,తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,మరియు సినీ ఆటోగ్రాఫీ శాఖమాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పట్టణ 23వ ఇందిరానగర్ కు చెందిన దినసరి,కూలీ పెయింటర్ గతవారం జెర్రిపోతుల మల్లేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో,వారిద్దరి పిల్లలు అనాధలుగా,మారడంతో ఇట్టి సమాచారాన్ని 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ద్వారా,ఆరాతీసి వెంటనే స్పందించి,కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి,లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో పిసిసి,ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ,నిరుపేద కుటుంబాన్ని,ఉదార స్వభావం తో ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆదుకున్న కోమటిరెడ్డి కి భువనగిరి పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్,బర్రె జహంగీర్ జిల్లా,కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం,అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,బుషపాక బిక్షపతి తోట,మహేందర్ మాటూరు ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లాస్థాయి సదస్సు ను విజయవంతం చేయండి : బోయ లింగస్వామి

చౌటుప్పల్ జులై 21( ప్రజా జ్యోతి ) ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి సదస్సు ను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ లో ఏర్పాటు విలేకర్ల ఆయన మాట్లాడుతూ ఈనెల 24న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# నిరుద్యోగ సమస్యపై బిజెపి మాట్లాడడం హాస్యాస్పదం

**సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**




మిర్యాలగూడ,జులై 21, ( ప్రజా జ్యోతి ): దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి అప్పగిస్తూ లక్షలాదిమంది ఉద్యోగులను నిరుద్యోగులుగా మార్చిన బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని నల్గొండ సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో సిపిఐ మండల నిర్మాణ మహాసభ జరిగింది. సమావేశంలో సత్యం మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి కేవలం కాళేశ్వరం ప్రాజెక్టును చూపెట్టి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెట్టి అభాసు పాలయ్యాడన్నారు. మహిళా బిల్లు అమలుకు కృషి చేయడంతో పాటు కుల గణన రిజర్వేషన్ చేపట్టాలన్నారు. నల్గొండ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నారని వారు పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నల్గొండ జిల్లాలో ఎస్ ఎల్ బి సి టన్నెల్, చర్లగూడెం రిజర్వాయర్ లిఫ్ట్ లను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు.రానున్న బడ్జెట్ సమావేశాల్లో పేదలకు ఉపయోగపడే అంశాలపై చర్చలు జరపడంతో పాటు ఇండ్ల స్థలాల మంజూరు,రేషన్ కార్డుల మంజూరు, పెన్షన్ల పెంపు వంటి హామీలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ సయీద్, ఏఐటీయూసీ నాయకురాలు బంటు రాజేశ్వరి,దాసర్ల దుర్గమ్మ,ఎర్రబోతు పద్మ, ఎస్.కె షమీం,రేణుక, రహిమ, సుజాత, రామలింగం, యాదగిరి,భిక్షం, వల్లంపట్ల శ్యామ్ తదితరులు ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమం



కోదాడ టౌన్ జూలై 21 ( ప్రజా జ్యోతి): పట్టణ పరిధిలోని తమ్మర గ్రామంలో సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ నిర్వహణ కమతం రాంప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భజనలు, కాగడాహారతి తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు అన్నదాన కార్యక్రమంలో 5000 మందికి పైగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.



## దేవుని గుట్ట తండాలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



తుంగతుర్తి ప్రతినిధి జులై 21 ( ప్రజా జ్యోతి): మండల వ్యాప్తంగా గురు పౌర్ణమి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలో ని సాయిబాబా మందిరంలో ఆలయ ధర్మకర్త గుగులోతు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ అర్చకులు రామాచార్యులు, గడ్డం గిరి సమక్షంలో గురుపూజోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో బాబాకు పంచామృతాభిషేకం భక్తులతో నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వీధుల గుండా పల్లకి సేవలు స్వామి వారిని ఊరేగిస్తూ మహిళా భక్తులు ఆలపించిన భక్తి గీతాలు భక్త జనంలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించాయి. అంతకుముందు బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు స్వామివారిని దర్శించుకొని పూజలు చేసిన అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురు భక్తులకు వడ్డించారు.ఈ వేడుకల్లో సాయిబాబా భక్తులు గాజుల యాదగిరి, దుబ్బాక వెంకటరెడ్డి,గిరి టైలర్స్, కోదాటి విక్రమ్ దంపతులు, డాక్టర్ యోగానంద చారి, బండారు దయాకర్, ఓరుగంటి సత్యనారాయణ, గాజుల మహేందర్,పోలవరపు సరస్వతి బండారు విజయ తల్లాడ పద్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

**కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ కాన్సెప్ట్ స్కూల్ (2011-12) బ్యాచ్ టెన్త్ విద్యార్థులు**



కోదాడ టౌన్ జూలై 21 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణహాపరిధిలోని నారాయణ కాన్సెప్ట్ స్కూల్హా ఉన్నత పాఠశాల 2011-2012 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారంహఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హవిద్యా సంవత్సరంలో టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతుల ను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని, అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.హవిద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో.ఉపాధ్యాయులు మామిడి రాము. షేక్ జహీర్ పాటు విద్యార్థులు బలుపు సతీష్. సలాంబాబు. వెంకన్న. ఖలీల్. నరేందర్ రెడ్డి. షకీల్.తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా నమోదు చేయించుకోవాలి

యాదాద్రి భువనగిరి... జూలై 21 (ప్రజా జ్యోతి) జిల్లా ప్రతినిధి: వచ్చే ఆగస్టు 5 వ తేదీ లోగా అర్హులైన రైతులందరూ రైతు బీమా కోసం నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ నేడొక ప్రకటనలో తెలిపారు. తేదీ 14-08-1965 నుండి14-08-2006 వరకు పుట్టిన వారై ఉండాలని, తేదీ 28-06-2024 లోపు పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు అర్హులని తెలిపారు. 18 సంవత్సరాలు నిండి, 59 సంవత్సరాల మధ్యలో ఉన్న రైతులు అర్హులని తెలిపారు.

కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు, ఇదివరకు రైతు బీమా నమోదు చేయని రైతులు వారి యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని పేరు, వారి నామిని ఆధార్ కార్డు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి (ఏఈఓ) గ్రామంలోని రైతు వేదికలో అందజేసి రైతు బీమా నమోదు చేయించుకోవాలని ఆమె అట్టి ప్రకటనలో కోరారు.

# సాయి సన్నిధిలో గురు పౌర్ణమి వేడుకలు

**ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి..**
**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్...**



చింతపల్లి జూలై 21 (ప్రజా జ్యోతి) గురు పౌర్ణమి వేడుకలు సాయి మందిరంలో అంగరంగ వైభవంగా జరిగాయి. చింతపల్లి సాయిబాబా మందిరంలో ఆదివారం ఉదయం నుండే భక్తులు క్యూ కట్టారు. వేకువజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకోనీ సాయిబాబాను దర్శించుకున్నారు.గురువుకు సమాజం లో అత్యుత్తమ గౌరవం ఇవ్వడం సాంప్రదాయం. గురువులను పూజించడం సాంప్రదాయంగా వస్తుందని చెప్పవచ్చు. బ్రహ్మ విష్ణు మహేశ్వర గా పూజించడం ఆనవైతిగా వస్తుంది. అజ్ఞానం అంధకారాన్ని పోగొట్టి జ్ఞాన జ్యోతులు వెలిగించే వ్యక్తే గురువు. ఆషాడ మాసంలో వచ్చే గురు పౌర్ణమిగా జరుపుకోవాలని ఆచారం. వేదాలు రచించిన వ్యాసుడు జన్మించిన రోజుగా ప్రజలు భావిస్తారు.అయితే ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా చింతపల్లి శిరిడి సాయి మందిరా నికి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు గుడి చైర్మన్ మంచి కంటి ధనంజయ్ తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా సాయి మందిరానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ నాయక్ చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్. మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలి

**అగ్రికల్చర్ ఆఫీసర్ కృష్ణ సందీప్**



పెన్ పహాడ్ ప్రతినిధి జూలై 21(ప్రజా జ్యోతి): రైతు బీమా కొత్త పాలసీ సంవత్సరం ఆగస్టు 14వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నందున రైతు బీమాకు సంబంధించి కొత్త అప్లికేషన్లు మండల పరిధిలో ఐదు క్లస్టర్లలో సోమవారం నుండి ద ర ఖా స్తు లు స్వీకరించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ తెలిపారు. గత సంవత్సరంలో రైతు బీమా పథకంలో దరఖాస్తు చేసుకోని వారు జూన్ 28వ తేదీ 2024 వరకు డిజిటల్ సంతకం కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. రైతు బీమా అప్లికేషన్ ఫారంతో పాటు రైతు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, నామిని ఆధార్ కార్డు, జిరాక్స్ లు జతపరిచి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని ఆయన మండల రైతులను కోరారు. దరఖాస్తు ఆధార్ కార్డులు 18 సంవత్సరముల నుండి 59 సంవత్సరముల వరకు ఉన్న రైతులు రైతు బీమాకు అర్హులు, అవుతారని తెలియజేశారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు**
**గ్రామాల్లో ఊసే లేని స్పెషల్ అధికారులు**

చింతపల్లి జూలై 21 (ప్రజాజ్యోతి) గ్రామాల్లో అభివృద్ధి మాట పక్కన పెడితే ఇప్పుడు పారిశుధ్యంతో గ్రామాల్లో విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఎక్కడ చూసినా పారిశుధ్యం పడకేయడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసినా మురికి కాలువల కంపు వాసన, చెత్తకుప్పలతో రోడ్లు దర్శనమిస్తున్నాయి. దీంతో ఏ గ్రామంలో చూసినా విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారం నుండి ఎడతెరిపి



లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామాలు చిత్తయ్యాయి. ఇటు పంచాయతీ కార్యదర్శులు దర్శనం లేకపోవడంతో పాటు మండల అధికారులు ఊసే లేదంటూ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలుకు అవగాహన కల్పించకపోవడంతో విష జ్వరాలతో దవఖానాల పాలవుతున్నారు.ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వీధిలైట్లు సరిగ్గా పని చేయకపోవడంతో చీకటి వలయంలో చిక్కుకున్నామని ప్రజలు మండిపడుతున్నారు.నిత్యం వర్షాలు రావడంతో పారిశుధ్యం ఏర్పడి దోమల బెడతకు విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఉన్న 34 గ్రామపంచాయతీలను మండల అధికారులు సందర్శించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని మండల ప్రజల కోరుతున్నారు.



# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చెయ్యాలి

**బీసీ నేత ధనుంజయ నాయుడు డిమాండ్**

పెన్ పహాడ్ ప్రతినిధి జులై 21(ప్రజాజ్యోతి): గత నవంబర్ లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో జరిగిన బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని హామీ ఇచ్చిన మాదిరిగానే ప్రభుత్వం బిసి డిక్లరేషన్ ను అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆదివారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం లో బీసీలు స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యాన్ని భారీగా నష్టపోయారని గుర్తు చేసారు, కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టో లో బీసీల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధి అభీష్టం మేరకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కులగనణ జరిపించి బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్స్ %ు% సివిల్స్ కన్స్ట్రక్షన్ లో మరియు మెంటేనేన్స్ లో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ పేరు తో దేశం గర్వించదగ్గ సీనియర్ బీసీ నాయకులు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దారమయ్య చేతులమీదుగా విడుదల చేసారు, కామారెడ్డి డిక్లరేషన్ ను ప్రతిష్టంగా అమలు పరచాలని, తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలగనణ మొదలు పెట్టాలని కులగనణ పూర్తి అయిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి అని గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి అని ఆయన కోరారు. పార్లమెంటులో ఓబీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలని, బీసీల అభివృద్ధికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, అందుకు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తరతరాలుగా ఈ దేశంలో బీసీలు అణచివేతకు గురవుతున్నారని మన దేశంలో ఎవరికీ జరగని అన్యాయం బీసీలకు మాత్రమే జరగటం ఏమిటని ఆయన ప్రశ్నించారు కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించడంతోపాటు రెండు లక్షల కోట్ల సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదిఅని ఆయన అన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం యాదగిరిగుట్ట



యాదాద్రి భువనగిరి... జూలై 21 (ప్రజా జ్యోతి) జిల్లా ప్రతినిధి: తేది: 21/07/2024 ఆదివారం

శ్రీస్వామి వారి ఆదాయము రూ:- 25,23,042 /-

శ్రీ స్వామి వారికి 900 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు

కళ్యాణ కట్ట 45,000 /-
ప్రధాన బుకింగ్ 1,19,950 /-
కైంకర్యములు 800 /-
సుప్రభాతం 9000 /-
బ్రేక్ దర్శనం 2,04,600 /-
వ్రతాలు 96,200 /-
వాహన పూజలు 11,300 /-
%ుఖా% దర్శనం 3,58,200 /-
ప్రచారశాఖ 23,250 /-
పాతగుట్ట 24,620 /-
కొండపైకి వాహన ప్రవేశం5,00,000/-
యాదఋషి నిలయం 83,330 /-
సువర్ణ పుష్పార్చన 72,464 /-
శివాలయం 12,600 /-
శాశ్వత పూజలు ,22,500 /-
పుష్కరిణ 1100/-
ప్రసాదవిక్రయం 9,24,950 / -
లాకర్స్ 340 /-
అన్నదానం 12,838 /-

# ఆగస్టు 5 లోపు రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలి

ఏవో గుర్రం సరిత

### మార్పులు చేర్పులకు జూలై 30 చివరి తేదీ

మిర్యాలగూడ, జులై 21,(ప్రజాజ్యోతి ): అర్హులైన రైతులు ఆగస్టు 5వ తారీఖు వరకు రైతు భీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని, మార్పులు చేర్పులు నమోదు చేసుకోదలసిన వారు జులై 30వ తారీకు వరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి గుర్రం సరిత ఆదివారం ప్రకటనలో తెలిపారు. 2024జూన్ 28 లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన 18నుండి 59 సంవత్సరాలు ఉన్న రైతులందరూ దరఖాస్తు చేసుకోవటానికి అర్హులని తెలిపారు. ఆధార్ కార్డులో నమోదైన వివరాలను బట్టి వయసును ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డ్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ లతో రైతు వేదికలలో సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారికి అందచేయాలని కోరారు. గతంలో రైతు భీమా నమోదు చేసుకున్న వారు తిరిగి చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఒకవేళ ఏమైనా తప్పులు సవరణ చేసుకోవాలన్న, మార్పులు చేర్పులు చేసుకోవాలన్నా ఈనెల 30 లోపు అవకాశం ఉందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రుణమాఫీ దేశానికే ఆదర్శం

### రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేసిన దేవలమ్మ నాగారం రైతులు
### సీఎం రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం
### జక్క సుధాకర్ రెడ్డి

చౌటుప్పల్ జులై 21( ప్రజా జ్యోతి ) రుణమాఫీ దేశానికే ఆదర్శమని దేవలమ్మ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చెయడం పట్ల దేవలమ్మ నాగారం రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా జక్క సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం ద్వారా అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు మేలు జరుగుతుందన్నారు. వరంగల్ డిక్లరేషన్ ద్వారా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఒకే సారి రూ.2లక్షల రూపాయల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకోని సాహసోపేతమైన నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్నారన్నారు. అన్నం పెట్టే అన్నదాతలను రుణ విముక్తులను చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రిమండలికి దేవలమ్మ నాగారం రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో సురుగు శ్రీనివాస్ గౌడ్,వరకాంతం జంగారెడ్డి, బొమ్మ మైసయ్య,రసాల జంగయ్య, సురుగు మల్లేష్, పన్నాల రాజు రెడ్డి, హాజరత్, బొమ్మ తిరుమల్లేష్, బొమ్మ రాములు,ఆదిమూలం శ్రీనివాస్,బొమ్మ లింగస్వామి,బిట్టు రాము, మెరుగు సాయి, చింతల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# పలు దొంగతనాలు చేసిన దొంగ అరెస్ట్

### విలాసాలకు డబ్బులు లేక దొంగతనాలు




కోదాడ టౌన్ జూలై 21 ( ప్రజా జ్యోతి): పట్టణంలో పలు దొంగతనాలు చేసిన దొంగ అరెస్టు అయిన సంఘటన పట్టణంలోని బంగారు దుకాణాల బజార్లో ఆదివారం చోటుచేసుకుంది. టౌన్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం మామకన్ను గ్రామానికి చెందిన అలియాస్ అఫ్రోజ్ అలియాస్ అప్పు. అను వ్యక్తి తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తన బాబాయి వద్ద పెరిగినాడు ఇతనికి తన స్నేహితుల ద్వారా తాగడం, ఆవారాగా తిరగడం బెట్టింగులు అలవాటు అయ్యి తన విలాసాలకు డబ్బులు లేక దొంగతనాలు చేయడం అలవాటు చేసుకుని దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 ఇండ్లలో, కోదాడ పట్టణంలో మూడు ఇండ్లలో తాళాలు పగలగొట్టి బంగారు, వెండి వస్తువులు దొంగలించినాడు. ఆ బంగారు వెండి వస్తువులను అమ్ముటకు ఆదివారం నాడు పట్టణంలోని బంగారు దుకాణాల బజారు నందు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో పట్టుబడినాడు. ఆ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు తెలిపారు. అతని వద్ద నుండి 16 గ్రాముల బంగారు ఆభరణాలు 100 గ్రాముల వెండి వస్తువులు 50 గ్రాముల బంగారు ఆభరణాలు 33 గ్రాముల బంగారు ఆభరణాలు పాల్వంచ కేసులు ఒక కేజీ 400 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ మొత్తం సుమారు 8 లక్షల 35 వేల రూపాయల వరకు ఉంటుంది అని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నూతన విద్య విధానాన్ని అమలు చేసే కుట్ర రాష్ట్రంలో ఎన్.ఈ.పి. అమలు చేయవద్దు

### రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించి,విద్య పై కేంద్రీకరణ చేయాలి.
### భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)




కొండమల్లేపల్లి ,జూలై 21, ప్రజా జ్యోతి: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఆఫీస్ భేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా %వాఫీ×% రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యాకమిషన్ పై విద్యావిధానం గురించి, మేధావులతో చర్చల సందర్భంగా తెలంగాణరాష్ట్రంలో ప్రాథమిక విద్యను అంగన్ వాడీ సెంటర్ల ద్వారా అందించాలని, ప్లేస్కూల్ గా అంగన్వాడీ కేంద్రాలను మార్చి కె.జి. నుండి మూడో తరగతి వరకు విద్యను అందించాలనే నిర్ణయం ప్రభుత్వ విద్యా రంగానికి తీవ్ర నష్టం చేసే చర్య అని ఎస్.ఎఫ్.ఐ.భావిస్తోంది, అందుకే ఈ ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రైమరీ విద్య విధానాన్ని బలోపేతం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ప్రభుత్వాన్ని కోరుతుంది.ఇప్పటికే అంగన్ వాడి కేంద్రాలను ఫౌండేషన్ విద్య పేరుతో నిర్వహించి, ప్రైమరీ తరగతులను నిర్వహించాలనే నూతన విద్యా విధానం – 2020 ప్రతిపాదించిన ఆలోచలను తెలంగాణలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు ఈ ఆలోచన ద్వారా అర్థం అవుతుంది.రాష్ట్రంలో ఈ నిర్ణయం అమలు చేస్తే పేదప్రజలు,ప్రధానంగా బలహీన వర్గాలు విద్యార్థులు నష్టం జరుగుతుంది. ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలలో ఎన్రోల్ మెంట్ తగ్గుతుంది. ఒకపక్క తల్లితండ్రులనుండి కే.జి. తరగతులను ప్రభుత్వ రంగంలో నిర్వహించాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం అలాంటి ప్రయత్నం చేయకుండా అంగన్వాడి కేంద్రాలను ప్లే స్కూల్ గా మార్చి సరైన వసతులు లేకుండా ప్రైమరీ విద్యను నష్టం చేసే చర్యలు చేస్తుందన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలను కాపాడుకోవాలి తప్ప నష్టం చేయకూడదు. అందుకే అలాంటి ఆలోచన విరమించుకోవాలి.

ప్రభుత్వం ఇప్పటికైనా ప్రైమరీ పాఠశాలల బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రైమరీ ఎడ్యుకేషన్ లో తెలుగుతోపాటు, ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి, ప్రభుత్వ రంగ విద్యను బలోపేతం చేయాలి. రాష్ట్ర అసెంబ్లీలో ఎన్..ఇ.పి.కి వ్యతిరేకంగా తీర్మానం చేసి, పోరాడాలని కోరుతున్నాము. తక్షణమే రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధి కోసం విద్యాశాఖ మంత్రి ని నియమించాలని కోరుతున్నాము. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి, విద్యార్థి సంఘాలతో చర్చలు జరపాలని ఈ సందర్భంగా ప్రభుత్వాని కోరుతున్నాము.వచ్చే బడ్జెట్ లో విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలని ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాని కోరుతుంది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ పేద మధ్యతరగతి విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసింది. రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థుల వుండే సంక్షేమ హాస్టల్ లో విద్యార్థుల కు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచుతున్నామని పత్రిక ప్రకటనలు ఇచ్చి జివో విడుదల చేయడం మరిచారు.ఈ ప్రభుత్వం అయిన పేద మధ్యతరగతి విద్యార్థుల తరఫున ఆలోచించి తక్షణమే మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలి.పెండింగ్లో వున్నా స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.అసెంబ్లి సమావేశం లో విద్యా రంగానికి 30%నిధులు కేటాయించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ సమావేశంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య,రమావత్ లక్ష్మణ్ నాయక్ ,బుడిగ వేంకటేష్, కుర్ర సైదా నాయక్ , కోరే రమేష్, ముస్కురవిందర్, హర్షవర్ధన్, స్పందన తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు వేణు తల్లికి హనుమాన్ యూత్ తరపున ఆర్థిక సాయం

యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం జూలై ప్రజాజ్యోతి ప్రతినిధి : ఇటీవల అనారోగ్యంతో ఆకస్మిక మరణం పొందిన నిరుపేద కుటుంబానికి చెందిన యాట వేణు తల్లి జయమ్మ కు తమ హనుమాన్ యూత్ తరపున 17,000 రు. ల ఆర్థిక సాయం అందచేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తవిటి ప్రవీణ్ గణేష్ సతీష్ నాగరాజు సన్నీ తదితరులు పాల్గొన్నారు..



# నవభారత్ డిగ్రీ కళాశాల విద్యార్థుల,ఆత్మీయ సమ్మేళనం



భువనగిరి,జులై 21 (ప్రజాజ్యోతి): భువనగిరి, పట్టణంలోని శ్రీ నవభారత్,డిగ్రీ కళాశాల (2004-2007వ బ్యాచ్‌కు చెందిన పూర్వ,విద్యార్థుల ఆత్మీయ, సమ్మేళనం, అనసూయ,ఏసీ కన్వెన్షన్, హాల్,నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ కు,పూర్వ విద్యార్థులు మెమొంటో,అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా, పూర్వ విద్యార్థులు మాట్లా డుతూ,తమ భవిష్యత్ బాగుండాలని విద్య బుద్ధులు నేర్పించి,బంగారు బాటలు వేసిన,కళాశాలఅధ్యాపకులను గుర్తు,చేసుకున్నారు.అలాగే కళాశాలలో చదువుకున్న పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.అలాగే మేము ఈరోజు ఈ స్థానం లో ఉన్నమంటే నవభారత్ డిగ్రీ కళాశాల యాజమాన్యమె కారణమని అన్నారు.అలాగే ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా కళాశాల లో గతం లో చదువుకున్న విద్యార్థుల కు ప్రస్తుతం,చదువుతున్న విద్యార్థులకు,చదువుతో పాటు సమాజం లో ఎలా మెలగాలని ఉద్యోగాల్లో,ఏ విధంగా స్థిర పడాలని నేర్పుతామణి అన్నారు.అదే విధంగా తమ కళాశాల లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి లక్షల రూపాయలు సంపాదించడం సంతోషంగా ఉందని అన్నారు.ఆత్మీయ సమ్మేళనం లో ఉత్సాహం గా పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లోఉపాధ్యాయులు రవీందర్, నాగేశ్వరరావు,శ్రీనివాస్ రెడ్డి,విద్యార్థులు కొండల్ రెడ్డి, రమేష్ నాయక్,శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కాలకంఠ శతక పుస్తకావిష్కణ

**సంస్కారం, జ్ఞాపశక్తి, సరైన నడవడిక అలవడుతుంది**

**సభాధ్యక్షులు డాక్టర్. నలవోలు నరసింహ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, జులై 21 (ప్రజాజ్యోతి): పద్యాలు చదివిన మనిషికి సంస్కారం, జ్ఞాపశక్తిలతో పాటు సరైన నడవడిక అలవడుతుంది అని సభాధ్యక్షులు డాక్టర్. నలవోలు నరసింహ రెడ్డి అన్నారు. జాతీయ తెలుగు సాహితీ పీఠము హైదాబాద్ ఆధ్యర్యంలో వడ్డేపల్లి రాజేశ్వర్ రచించిన కాలకంఠ శతక పుస్తక ఆవిష్కరణ పోచంపల్లిలోని స్థానిక సత్సంగ జ్ఞాన మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమం దోర్నాల కృష్ణ పంతులు, దోర్నాల నర్సింహ్మా, దోర్యాల శేషగిరి, కొండల్, సత్యనారాయణ ఆర్థిక సౌజన్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతు చేనేత కార్మికుడైన కవి వడ్డేపల్లి రాజేశ్వర్ పద్యాలు రాసి పుస్తకంగా తీసుకురావడం చాలా సంతోషమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల అసోసియెట్ ప్రొపెసర్ తడ్క యాదగిరి, పద్యకవి పాండాల మహేశ్వర్, కరయిత్రి రాపోలు అరుణస్వామి, ప్రైవేగి సాహితీ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, గుంటి దయానందు, గజ్జెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## బోరు గుంటలో ఇరుక్కొని వ్యక్తి మృతి

**ఊపిరి ఆడక పోవడంతోనే మరణించినట్లు స్థానికులు నిర్ధారణ.**

**ఎమ్మార్వో ఆధ్వర్యంలో రెస్క్యూ టీం సహాయంతో మృతదేహం వెలికితీత.**

**మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ వైద్యశాలకు తరలింపు.**





మునగాల జులై 21 (ప్రజా జ్యోతి): మునగాల మండలం కలుకోవ గ్రామానికి చెందిన కొమ్రరాజు లచ్చయ్య (45) తండ్రి కోటయ్య, లచ్చయ్య కొంత కాలంగా కౌలుకు చేస్తున్న పొలంలో పాత బావిని పూడ్చి ఒక ఫీట్ వెడల్పుతో, 23 గునల లోతు బోరు గుంట లో మోటార్ను ఫీట్ చేయడానికి దిగాడు, బోరు గుంటలో 20 అడుగుల లోతు వరకు వెళ్లడంతో ఊపిరి ఆడక చనిపోయి ఉండొచ్చని స్థానికులు తెలిపారు. లచ్చయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మునగాల ఎమ్మార్వో వి.ఆంజనేయులు హుటా హుటిన అక్కడికి చేరుకునీ, పోలీసు వారికి ,ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి గ్రామస్తుల సహాయంతో, జెసిపి తో గూనల చుట్టూ ఉన్న మట్టిని తొలగించి సుమారు నాలుగు నుండి ఐదు గంటల పాటు రెస్క్యూ నిర్వహించి మృతదేహాన్ని బయటికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు మునగాల ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నామని అన్నారు.

## గ్రామాలలో మండల అధికారుల పర్యవేక్షణ









మునగాల జులై 21 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని పలు వీధులలో మునగాల మండల అధికారులు తాసిల్దార్ వి ఆంజనేయులు మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తూ, గ్రామంలోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్యశాలను పరిశీలన చేసి, అనంతరం బరాగతిగూడెం గ్రామంలోని పలు వీధులను పరిశీలన చేశారు. సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేసినందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాలువ వద్ద పర్యవేక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారుల వెంట మునగాల గ్రామ కార్యదర్శి బ్రహ్మారెడ్డి మరియు సాగర్ ఎడమ కాలువ వద్ద పర్యవేక్షణలో పాల్గొన్న మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు మరియు పోలీస్ సిబ్బంది.

## తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీమందుల సామేలు పర్యటన కార్యక్రమ వివరాలు

యాదాద్రి భువనగిరి..,. జూలై 21 (ప్రజా జ్యోతి).. జిల్లా ప్రతినిధి: 22-07-2024 సోమ వారం ) పర్యటన కార్యక్రమ వివరాలు .ఉదయం 11.00 గంటలకు మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( %గ్లూనూ% ) మోత్కూర్ యందు తన స్వ%శీ%త నిధుల తో ఏర్పాటు చేసిన సీసీకెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీయుత జిల్లాకలెక్టర్ యాదాద్రి భువనగిరితో కలిసి కార్యక్రమములో పాల్గొంటారు.

ఉదయం 11.30 గంటలకు అడ్డగూడూరు మండలంలోని అడ్డగూడూర్ (కంచన పల్లి గ్రామ%శీ%) కస్తూరిబాలిబాలికల పాఠశాలను శ్రీయుత జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి గారితో కలిసి సందర్శన కార్యక్రమంలో పాల్గొంటారు .

మధ్యాహ్నం 12.30 అడ్డ గూడూర్ మండలంలోని మానాయికుంట గ్రామం వద్ద గల మూసివాగులో చెక్ లిడ్యాం నిర్మాణ పరిశీలన కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 1.30గంటలకు మద్దిరాల మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో ఇటీవల మరణించిన %ూఫ్వ% పాల్వాయిలిఅమర్‌లినాథ్ కుటుంబాన్ని మరియు గోరంట్ల గ్రామంలో ఇటీవల మరణించిన %ూఫ్వ% కొమ్ము బిక్షం గార్ల కుటుంబాలను పరామర్శించే కార్యక్రమంలో పాల్గొంటారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : గట్టు సుధాకర్

చౌటుప్పల్ జులై 21( ప్రజా జ్యోతి ) ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చౌటుప్పల్ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు గట్టు సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం చౌటుప్పల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులందరికీ 250గజాల ఇంటి స్థలం, ఉద్యమకారులను స్వతంత్ర సమయోధులుగా గుర్తించాలన్నారు.

అదేవిదంగా కేసులు లేని ఉద్యమకారులను కూడా పరిగణలోకి తీసుకొని వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందించాలన్నారు.

ఉద్యమకారుల ఇచ్చిన హామీలపై సీఎం రేవంత్ రెడ్డి 23వ తేదీన జరిగే అసెంబ్లీ సమావేశాలలో స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మల్లేష్, బిక్షం,చంద్రశేఖర్, కృష్ణ,సాయి, మల్లేష్ లక్ష్మణ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారులకు ఆశీర్వచనం

సినిమాటోగ్రఫీ శాఖమాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నార్కట్ పల్లి జులై 21( ప్రజా జ్యోతి) మండలంలోని శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కోమటిరెడ్డి కృష్ణారెడ్డి కుమార్తె, కుమారులు నూతన పట్టు పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, మరియు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని చిన్నారుల ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి,వడ్డే భూపాల్ రెడ్డి,సామ కొండల్ రెడ్డి, చిరుమర్తి ధర్మయ్య, యుగంధర్ రెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుక

మునగాల జులై 21 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబాకు ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం ఏడున్నర గంటలకు అభిషేకాలు, 8 గంటలకు అర్చన కార్యక్రమం ,10 గంటలకు సాయిబాబా భజన, 11 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం, 12 గంటలకు మధ్యాహ్న హారతి ఇచ్చిన అనంతరం 12:30 గంటలకు





భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, ఎల్వీ ప్రసాద్ ,కందిబండ సత్యనారాయణ, నల్లపాటి నాగేశ్వరరావు, పివిడి ప్రసాద్ చెక్క కిషోర్, దేవినేని శ్రీనివాసరావు మునగాల గ్రామ మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్ ,కాసర్ల సీతయ్య, అక్కినపల్లి రవి, కోటయ్య, జిల్లేపల్లి పిచ్చయ్య మరియు గ్రామంలోని మహిళలు నల్లపాటి ప్రమీల, తోట రమాదేవి, గండు కోకిల మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### ప్రజా జ్యోతి కథనంతో

# పెద్ద చెరువు తూముకు మరమ్మత్తులు

తిరుమలగిరి జులై 21 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు తూము గేటు ధ్వంసం కాగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం తూముకు వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా దగ్గరుండి నూతన గేట్లను నిర్మించి మరమ్మతులు చేయించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల తూములు శిథిలావస్థకు గురయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతు పక్షపాతిగా ఉంటూ ఎల్లప్పుడు రైతు మేలు కోసం కృషి చేస్తుందన్నారు. త్వరలోనే పెద్ద చెరువుకు సుమారు రెండు కోట్లతో మరమ్మతులు చేపడతామని చెరువును సుందరీకరణ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ మహమ్మద్ ఇబ్రహీం సిబ్బంది విజయ్ లతీష్ శ్రీనివాస్



ప్రజాజ్యోతి

21 Jul 2024 - Page 9

శిథిలావస్థలో పెద్ద చెరువు తూము

రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదరబోయిన ఉప్పలయ్య మాసంపల్లి మోహన్ రైతులు వేల్పుల సోమ నరసయ్య గాదరబోయిన లింగయ్య వేల్పుల కొమరయ్య బేతు అవిలయ్య గాదరబోయిన సోమయ్య గాదరబోయిన కుమార్ కంబాల రాకేష్ బేతు విజయ్ జక్కుల విష్ణు రషీద్ తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయ శాఖ రైతు బీమా

**రైతు బీమా 2024 పాలసీ సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలి:**

తిరుమలగిరి జులై 21 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించబడుతున్న రైతు బీమా కార్యక్రమానికి 2024 పాలసీ సంవత్సరానికి సంబంధించి దరఖాస్తులను రైతులు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి జూన్ 28 2024 తేదీ వరకు కొత్తగా వచ్చిన పట్టా పాస్ పుస్తకం రైతులు మరియు పట్టా పాస్ పుస్తకం ఉండి ఇది వరకు నమోదు చేసుకొని రైతులు మీ యొక్క 1. పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ 2.ఆధార్ కార్డు 3.నామిని ఆధార్ కార్డు జిరాక్స్ 4.దరఖాస్తు ఫారం నింపి మండల తొండ రైతు వేదిక నందు జులై 28 తారీకు లోపల ఇవ్వవలెను ఇచ్చినట్లయితే మీ దరఖాస్తును వెరిఫై చేసి ఆన్లైన్ చేయడం జరుగుతుంది చివరి తేదీ నాడు దరఖాస్తు ఇచ్చినట్లయితే వెరిఫై చేసుకోవడం కష్టం అవుతుంది కావున రైతులందరూ కూడా జులై 28 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి ఇదివరకు రైతు బీమా కు దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవడం అవసరం లేదు. ఈ పథకానికి ఆధార్ కార్డు లో గల వయస్సు ప్రకారం 18 నుండి 59 సంవత్సరాల గల రైతులు అర్హులు ఆధార్ కార్డులో ఆగస్టు 14- 1965 నుండి ఆగస్టు 14 -2006 పుట్టిన తేదీ ఉన్న రైతులు మాత్రమే అర్హులు కావున రైతే స్వయంగా వచ్చి తన దరఖాస్తును ఇవ్వవలెను. నామినీ గా పెట్టుకునే వాళ్ళ ఆధార్ కార్డు మరియు వారి యొక్క ఫోన్ నెంబర్లు అదేవిధంగా పట్టాదారునికి నామిని కి మధ్య గల సంబంధాన్ని క్లుప్తంగా దరఖాస్తు లో రాయవలెను.

## బాబా ఆలయానికి పోటెత్తిన భక్తులు

**నల్లబండగూడెంలో ఘనంగా**

**గురు పౌర్ణమి వేడుకలు**

కోదాడ టౌన్ జులై 21 (ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో గల సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృత అభిషేకాలు,అర్చనలు, హారతి నివేదన, తీరొక్క పూలతో అలంకరణ, పల్లకి సేవ, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగ నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎంపీపీ మల్లెల. రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి కృష్ణకుమారి ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వామివారి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లపాటి. నరసింహారావు చేతుల మీదుగాహాభక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముంద్రా. రంగారావు, ఏదులాపురం. శ్రీనివాసరావు, ముంద్ర. రమేష్, శరభేశ్వరరావు, నారాయణ, సుందర్ రావు బొల్లు. రాంబాబు, ఆదినారాయణ, ఆలేటి. రాంబాబు,ముంద్రా. శ్రీను, గోపయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు..



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి,జులై,21,(ప్రజాజ్యోతి): మండలంలోని రాందాస్ తండా గ్రామానికి చెందిన వడ్య చావులి ఆకస్మాత్తుగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న తాజా మాజీ స్థానిక సర్పంచ్ నీలా రవి నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిప్లా నాయక్, గోపాల్ నాయక్, దాసు నాయక్, సర్దార్ నాయక్, హన్మంతు నాయక్, అంతిరం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

గరిడేపల్లి జులై 21(ప్రజా జ్యోతి): గురు పౌర్ణమి సందర్భంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రాల్లోని సాయిబాబా ఆలయలలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.తెల్లవారు జామునుంచే భక్తులు సాయిబాబా ఆలయాలకు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాకు అభిషేకాలు,అర్చనలు, భజనలు నిర్వహించి హరతీ కార్యక్రమం నిర్వహించారు.స్వామికి ప్రత్యేకంగా దీపాలు వెలిగించి పల్లకీ సేవ నిర్వహించారు.పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.గురు పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోతున్న ఆలయాలు సాయి నామస్మరణంతో మారుమ్రోగాయి. హిందూ సాంప్రదాయం ప్రకారం ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజున పెద్దలను పూజించే రోజును గురు పౌర్ణమి లేదా వ్యాస పౌర్ణమి అని పిలుస్తారు.అంతే కాకుండా గురు పౌర్ణమి రోజున వ్యాస మహర్షి పుట్టిన రోజు కాబట్టి వ్యాస పౌర్ణమి అని కూడా అంటారు.అయితే పూర్వం సాయి బాబా బిక్షగాడి రూపంలో బిక్షటన చేస్తూ హిత బోధలు చేసేవారని అందుకే సాయి బాబు ను గురువుగా కూడా పూజిస్తారని సాయిబాబా దేవాలయ అర్చకులు తెలిపారు.దైవం మానవ రూపంలో అంటే సాయి బాబా మనిషి రూపంలో సకల జనుల రోగాలను హరించడం,కొలిచిన వారికీ కొంగు బంగారంగా,పిలిస్తే పలికే దేవుడిగా భావిస్తారు.అలాంటి గురువు పూజించే గురుపౌర్ణమి రోజున సాయి బాబా భక్తులు స్వామిని ఎంతో నియమ నిష్టలతో పూజించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు